

మానవుని మనస్తత్త్వం విచిత్రంగా ఉంటుంది. శాస్త్రజ్ఞానం అభివృద్ధి పొందుతున్నా, చంద్రగోళాన్ని చేరుకొంటున్నా మూఢనమ్మకాలు కొందరిని విడనాడలేదు. పిల్లి, గంగాభాగీరథీ సమానులు, ఒంటి బ్రాహ్మణుడు—వీరెవరు ఎదురైనా శకునం మంచిది కాదనుకొనే వారు లేకపోలేదు.

దుస్సంఘటన నీడ ముందుగానే అగుపిస్తుందనే ఆంగ్ల నుడికారం వాళ్లకు గురుతు కాబోలు.

శకునాల పట్టింపు శంకరానికి బాగా ఉంది. సినిమా తారలైతే కళ్లు తెరవగానే ఏ దేవుని ఫోటోనో, ఇష్టుల ఫోటోనో చూస్తామని చెబుతారు. మా శంకరాన్ని అడిగితే చిన్నప్పుడు తాటిచెట్టు మొహం చూసేవాడట. కళ్లు తెరవగానే తాటిచెట్టు మొహం చూస్తే మంచి జరుగుతుందని వాళ్ల బామ్మ చెప్పిందట. అలా చేయబట్టే ఒక రోజు పోయిన కానీ అర్ధగంట తరవాత దొరికిందట. పుంతలో కనపడ్డ పాము వేగంగా పారిపోయిందట. పోయిన ఎక్కాల పుస్తకం మరునాటి రోజు రాజు తెచ్చి ఇచ్చాడట. కనక రోజూ తాటిచెట్టు తనను కాపాడుతుందని అతని అభిప్రాయం.

తాటిచెట్టును చూడని రోజు తగాదాలు వచ్చాయట. మాస్టారుచేత దెబ్బలు తినేవాడట. బీడీ తాగి పట్టుబడి నాన్నచేత తన్నులు తిన్నాడట. ఇలాటి అపశకునాలు చవిచూశాడట.

పెద్దయిన తరవాత శకునాల గురించి మరింత పరిశోధనలు జరిపి, తద్వారా తన కార్యక్రమంలో మరిన్ని కొత్త మార్గాలు పెట్టాడు శంకరం. గుడి కనపడగానే చెప్పులు తీసి ఎదురుగా నిలబడి కళ్లు మూసుకుని, చేతులు చేర్చి నమస్కరించడం; పరీక్షలు వగైరాలకు ముందు దైవప్రార్థన చేసిగాని ప్రశ్నపత్రాన్ని చూడడు.

శంకరం హైస్కూలుకు వచ్చిన పిదప పట్టణంలో శకునం కోసం ఎదురు చూస్తే కాలం వృథా అయింది. అందువలన రోజూ వాళ్లమ్మను ఎదురు రమ్మనేవాడు. కొంత కాలం అలానే చేసింది. కాని, వాళ్ల నాన్న ఆఫీసుకు బయలుదేరే టైమ్ అదే కావడం వలన, ఆయనకు కావలసిన వస్తువులు అందించడంతో సతమతమయ్యే అమ్మ ఒక్కోసారి తనకు ఎదురు రాలేక పోయేది. తన చిన్న చెల్లెలు ఎదురు వస్తే చాకలెట్ ఇచ్చేట్లు ఒప్పందం కుదుర్చుకొన్నాడు.

పట్నంలో పది రకాల మనుష్యులుంటారు గదా? శంకరం బోటి వాళ్ళే గాక శకునాలంటే నమ్మకం లేనివాళ్ళుంటున్నారు. నమ్మకం లేనివారు శంకరాన్ని చూసి నవ్వేవారు. అందుకు తోడు శంకరం కొత్త పద్ధతి మొదలుపెట్టాడు. స్కూలు గేటుముందు కుడికాలు మోపాలట. లేకుంటే పదడుగులు వెనక్కి వెళ్లి లెక్క కట్టి అడుగు వేసుకొంటూ లోపలికి వెళ్ళేవాడు. ఈ విన్యాసం చేయడం కష్టం గనక స్కూలుకి అందరికన్నా ముందు బయలుదేరేవాడు.

"శంకరం చాదస్తపు మనిషి. పెద్దవాడయినా ఈ తంతు చేస్తుంటే చూసేవాళ్లకి వింతగా ఉంటుందిలే!" మిగిలినవాళ్లు అనుకొనేవారు.

ఇన్ని శకునాలు చూసినా ఎస్. ఎస్. ఎల్. తప్పలేదు శంకరానికి. తన పరీక్షలు పోవడానికి దుశ్శకునాలే కారణమని ఢంకాపథంగా చెప్పాడు శంకరం అందరితోనూ.

పాసయ్యాడనిపించుకోగానే తండ్రి ఒక కంపెనీలో ఉద్యోగం ఇప్పించాడు. ఆ కంపెనీ అతి వైభవోపేతంగా ఉంది. సరికొత్త భవనం. ఆధునికమైన హంగులు గల కుర్చీలు, బల్లలు వగైరాలు, మిలమిల మెరిసే గోడలు, నీడ కనపడి, పాలసముద్రంలో మునిగి తేలుతున్నట్లున్న నేల, వెన్నెలను వెదజల్లే లైట్లు, ఎయిర్-కండిషన్ చేయడం వలన చక్కని గదులు, ఒక్కొక్క సీట్లో ఒక్కొక్క ఉద్యోగి—

దేవతల్లా కూర్చున్నారు. దేవకన్యల్లా అప్పుడప్పుడు ఉద్యోగినులు ఒయ్యారంగా, ఠీవిగా నడిచి పోతున్నారు. ఆ ఆఫీసులో శంకరం చేరడం మహద్భాగ్యమనుకొన్నాడు.

శంకరం ఆ కంపెనీలో రెండవ కాషియర్. పెద్ద కాషియర్ వద్ద పని నేర్చుకొనుటకు వినియోగించ బడ్డాడు.

"ఎన్నో రికమెండేషనులు, డబ్బు గుప్పితేగాని ఈ ఉద్యోగం రాలేదు. తెలివిగా చెయ్యి. కాషియర్ పని గనక డబ్బు దస్కంతో జాగ్రత్తగా ఉండాలి సుమా!" తండ్రి హెచ్చరించాడు ఉద్యోగానికి వెళ్లే రోజున.

ఉద్యోగ పర్వంలో చేరిన శంకరం శకునాలు మంచివి చూసుకొని, ఆఫీసు గేటు కుడికాలుతో దాటడానికి యాతన పడి కాష్ కౌంటర్ చేరేవాడు. కాష్ కౌంటర్‌లో లక్ష్మీదేవి పటం ముందు కుడిచేతి చూపుడువేలు ఎడమచేతితో పుచ్చుకొని మంత్రాలు చదువుకొని, ప్రదక్షిణాలు చేసిన తిమ్మట సీట్లో కూర్చొనేవాడు.

ఇంట్లో తన పడక గదిలో ఎదురుగా నిలువెత్తు లక్ష్మీదేవి ఫోటో కట్టించి, ఎప్పుడూ లైటు వేసి ఉంచాడు. ఉదయం తను బయటకు వచ్చేవరకు వేచి ఉండాలి గాని, లోపలికి వచ్చి లేపకూడదని ఆజ్ఞ వేశాడు. ఇవన్నీ తన పూజలు నిర్విఘ్నంగా జరగడానికి చేసిన కట్టుదిట్టాలు.

తాటి చెట్టున్న ఇల్లు చూసుకొని ఆ ఇంట్లోకి మారాడు. తన గదిలోంచి వరండావరకు కళ్లు మూసుకొని వచ్చి తాటిచెట్టు మొహం చూసేవాడు ఉదయం పూట. కళ్లు మూసుకొని నడవడం

---

**ప్రపంచం మారిందనీ, నాగరికత పెరిగిందనీ ఏదో రూపంలో వింటూనే ఉంటాం. మానవుని మనస్తత్వంలో వచ్చిన మార్పు ఎంత అని ప్రశ్నించుకొన్నప్పుడు ఒక్కసారి బుజాలు తడుముకోక తప్పదేమో!**

---

కష్టమని తన గదికి, వరండాకు తాడు కట్టుకొని, తెల్లారగానే ఆ తాడు పుచ్చుకొని వరండాలోకి వచ్చి తాటిచెట్టు వంక చూసేవాడు.

ఓ రోజు శంకరం లేచి తాటికోసం వెదికాడు. దొరకలేదు. గోడ పుచ్చుకొని తడుముకొంటూ ముందుకు నడిచాడు. గుమ్మం దాటి దారి వెతుక్కొన్నాడు.

# మూఢనమ్మకం...

**–'రావ్,యాజి'**

పూవులాంటి మనువెచ్చని శరీరం తనలో ఇముడుతూంది. గట్టిగా హత్తుకొని కళ్లు తెరిచి చూశాడు.

వసంత!

తన స్వప్నసుందరి!

కోటి వెలుగులు చిమ్మి ఆ చంద్ర బింబానన తన చెంతకు చేరగానే కెంపు రంగు లీని, గులాబీవలె విప్పారింది. కనులు మిలమిల మెరిశాయి. వాడిన పూల వాసనతో నిండిన నీలాలు మత్తెక్కిస్తున్నాయి.

అంతలోనే సిగ్గు దొంతరలు.

ఒక్క క్షణం వసంత ముఖంలోకి చూశాడు. వసంత పరిష్వంగం తనను తబ్బిబ్బు చేసింది.

కలయో, నిజమో, వైష్ణవ మాయయో!

తాటిచెట్టు శకునం చూద్దామని వెడుతూంటే ఇంత ఇష్టమైన ఇంతి కనిపించి, తనకు సంతోషం కలిగించిందే– ఇక ఈనాడు ఆ తాటిచెట్టునే చూస్తే ఎంత మేలు కలుగుతుందో కదా అని తన మూఢనమ్మకాన్ని గాఢంగానమ్ముకొన్నాడు శంకరం.

"ఏం, బావా, ఏమిటే చిలిపిచేష్టలు?" వసంత వాయుగమనంతో వెళ్లిపోయింది.

చిరు చలిలో తాటిచెట్టు ముఖం చూసి, తిన్నగా తన గదిలోకి చేరాడు మిగిలిన కార్యక్రమం పూర్తి చేసుకోవడానికి.

"అమ్మ చెంబు నీ గదిలో మరిచిందట. వసంతను ఆ చెంబు తెమ్మని అమ్మ పంపితే, వసంత అడ్డంగా ఉందని తాడు లాగేసిందట తెలియక. ఎలా చేరగలిగావన్నయ్యా?" భగవద్గీత పారాయణం చేసినట్లు పెద్ద చెల్లెలు సుశీల అడిగింది శంకరాన్ని, గదిలోంచి బయటకు రాగానే.

"ఏదో పొరపాటు జరిగిందిలే" అన్నాడు శంకరం, అనుభూతిని నెమరు వేసుకొంటూ.

"ఈ నెల నాకు పావడా తేవలసిందే నీ జీతంలో. క్రిందటి నెల అమ్మకూ, నాన్నకూ బట్టలు తెచ్చావు కదా. వసంత ఉన్నదని, కాబోయే పెళ్లామని దానికి ప్రజెంట్స్ తెచ్చి, నాకు తేకపోతే నిన్ను ఇంట్లోకి రానిచ్చేది లేదు. నీ పెళ్లికి రాను." బుంగమూతి పెట్టి అన్నది సుశీల.

"పెళ్లి కాకముందే కట్నం వసూలు చేశాం కనక, వాళ్ల ఉపకారానికి ప్రతిఫలం చూపించడానికి వసంతకే ప్రజెంటు ఇవ్వడం న్యాయం" అన్నాడు శంకరం, బ్రష్ వెదుక్కొంటూ.

"కాదు. వసంత నీ పెళ్లాం కాగానే పెద్ద ప్రజెంట్ ఇద్దువుగాని. అదీ ఎక్కువ రోజులు లేదుగా!"

"అమ్మ దొంగ! నా కన్నా ముందే తెలుస్తున్నాయే అన్ని విషయాలూ నీకు!"

"మేం ఇంట్లో చెబితే వింటున్నాం. నీవు మా కన్నా ముందు అన్నీ తెలుసుకొని కూడా చెప్పవు. ఇప్పట్నుంచే పెళ్లాం మీద ప్రేమ ఒలకబోస్తే, ఇంక పెళ్లయినాక చెల్లెళ్ల సంగతి గుర్తుంటుందా?" అంటున్న సుశీలకు తల్లి పిలుపు వినపడి వెళ్లిపోయింది.

'నా పెళ్లి ఎప్పుడు చేస్తావు' అని నిలదీసి అడుగుతుంది కాబోలు అనుకొన్నాడు శంకరం.

తలుపు పక్క నిలబడి వింటున్న వసంత శంకరం తనను చూడగానే మందగమనంతో శంకరాన్ని ఉద్రూత లాగిస్తూ కనుమరుగైంది.

వసంతనే ఊహించుకొంటూ ఆఫీసు చేరుకొన్న శంకరానికి తన ఉద్యోగం ఖాయం చేసినట్లు పై ఆఫీసునుంచి మెమో వచ్చింది. ఇదంతా వసంత అదృష్టం అనుకొన్నాడు.

పెళ్లిరోజు దగ్గర పడుతున్నకొద్దీ వసంత శంకరం మనఃఫలకంపై 24 గంటలూ నాట్యం చేస్తూంది. ఎప్పుడూ వసంత రూపమే. ఎక్కడా వసంత రూపమే.

వసంతతో ఆ క్షణం మనసున మెదులుతూంది.

శంకరానికి ఆఫీసులో కొత్త బాధ్యతలు అప్పగించారు— స్టేట్ బాంక్‌కు వెళ్లి ఆఫీసుకు కావలసిన డబ్బు తేవడం, చెక్కులు మార్చడం వగైరా. తనతో బాటు ఒక ప్యూన్ వస్తాడు. రోజూ కంపెనీ కారులో వెళ్లి బాంక్ పని పూర్తి చెయ్యాలి. పని కష్టం కాకపోయినా జాగ్రత్త అవసరం.

రోజూ బాంక్ పనిని తేలిగ్గా నిర్వహిస్తున్నాడు.

ఆ రోజు ఆఫీసుకు బయలుదేరిన శంకరానికి పిల్లి ఎదురైంది. గుంట నల్లపిల్లి. మామూలుగా ఎదురువచ్చే చిన్న చెల్లెలు, పిల్లి ఒకేసారి ఎదురు వచ్చాయని శంకరం అంచనా వేశాడు. ఈ ఊహ బయలుదేరగానే వెనక్కి తిరిగి వెళ్లి కొంతసేపు ఇంట్లో కూర్చొని మళ్లీ వచ్చేవాడు. దారిలో ఏదైనా అనుమానం ఏమి జరుగుతుందోనని భయపడ్డాడు. ఇష్టదైవాన్ని మరిన్ని సార్లు ధ్యానించాడు. ఏ ఇక్కట్లూ రాకుంటే డజను కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్నాడు. మళ్లీ కొంతసేపటికి వసంత, తన పెళ్లి గుర్తుకు వచ్చాయి. పెళ్లి అయిదు రోజులే ఉంది. మర్నాటి నుంచి తను ఆఫీసుకు రానవసరం లేదు. సెలవు మంజూరైంది. 'ఈ రోజునుంచే సెలవైతే ఎంత బాగుణ్ను' అనుకొన్నాడు శంకరం.

దుశ్శకునం ఒకసారి, వసంత మరోసారి తెరలు తెరలుగా ఆ రోజు తన మనసును వేధించసాగాయి.

యథాప్రకారం స్టేట్ బాంక్ చేరి డబ్బు తీసుకొన్నాడు శంకరం. ఎప్పటిలా ప్యూన్ కాపలా ఉన్నాడు. శంకరం డబ్బు లెక్క పెట్టడం పూర్తయింది.

"మీ దగ్గరున్న పదిరూపాయల కట్టలు పది ఉన్నాయి గదండీ కొత్తవి? అవి వారి కివ్వండి. వారి వద్ద నున్న నూరు రూపాయల నోట్లు తీసుకొనండి" అన్నాడు బాంక్ కాషియర్.

"ఫర్వాలేదు లెండి, సర్దుకు పోతాం" అన్నాడు శంకరం. కంపెనీవాళ్లు పది రూపాయల నోట్లు వ్రాయలేదు. అన్నీ వంద రూపాయల నోట్లు తెమ్మని చీటీలో ఆరా వ్రాశారు. బాంక్ కాషియర్ దగ్గర ఆ సమయంలో నూరు రూపాయల నోట్లు లేనందున బద్ధకించి పది రూపాయల నోట్లు ఇచ్చాడు.

"వారి దగ్గర ఉన్నవి గదండీ? తీసుకోండి" అన్నాడు కాషియర్.

నోట్ల కట్టలు మార్పిడి చేసుకొని, సరిపోయిన మీదట శంకరం కాష్ బాగ్ బిగించి, ప్యూన్‌తో బయటకు వచ్చి కంపెనీ కారులో కూర్చున్నాడు.

వేసవికాలం. వడగాడ్పు ఎక్కువగా ఉంది.

చెవులకు గుడ్డలు కట్టుకొని కంపెనీకి చేరాడు శంకరం. అంత ఎండలోంచి కంపెనీలోకి కాలు పెట్టిన శంకరానికి మంచుగుహ లోనికి పోతున్నట్లు, హిమా

యాల్లో విహరించబోతున్నట్లు, నీలగిరిలో నిలబడినట్లు అనిపించింది.

క్షణంలో వేసవి పోయి చలికాలం వచ్చింది.

కళ్ళు, దేహం మారిన స్థితిగతులకు అలవాటు పడడానికి అన్ని విధాల తొందర పడినాయి.

'హుష్!' అనుకొంటూ కౌంటర్ చేరాడు శంకరం.

తన ముందు డబ్బు పరుచుకొని డబ్బు లెక్క పెట్టడం ప్రారంభించాడు.

ఆరాలు వ్రాసి కూడికలు వేశాడు.

తొమ్మిది వేల రూపాయలు తగ్గినాయి.

అతని గుండె ఆగిపోయింది.

మళ్ళీ లెక్క పెట్టాడు.

ఆరాలన్నీ సరిగానే ఉన్నాయి.

ఎలా పోయినాయి?

ఎలా పోయినాయి?

తన కట్నం డబ్బు సెక్యూరిటీ డిపాజిటుకు ఉద్యోగం వచ్చినందుకు ఖర్చు పెట్టగా ఇంకా అయిదు వేలు మాత్రమే ఉంది. ఎలా కట్టేది తొమ్మిది వేలు?

పోలీసులకు అప్పగిస్తారేమో!?

పెళ్లి ఎలా?

ఇంత కష్టపడి తెచ్చుకొన్న ఉద్యోగం పోతుందే!

నల్లపిల్లి శకునం ఎంత ప్రమాదం తెచ్చి పెట్టింది!

ముచ్చెమటలు. . . హరేరామ, హరేరామ, రామ రామ హరేహరే. . .

కళ్ళు భైరులు!. . .

మూర్ఛ!. . .

"శంకరంగారు... శంకరంగారు!" పడిపోతున్న శంకరాన్ని పట్టుకొన్న కాషియర్ అరిచాడు.

చల్లని నీరు మొహంమీద చల్లారు, చుట్టూ చేరినవారు.

శంకరం కళ్ళు తెరిచాడు.

"డబ్బు — డబ్బు సరిపోయిందా?" నీరసంగా అన్నాడు శంకరం.

"ఇంకా చూడలేదు. ఏమైంది మీకు? డబ్బు తగ్గిందా? ముందు మీరు విశ్రాంతి తీసుకొనండి— నేను చూస్తాను గాని" అన్నాడు కాషియర్.

"డబ్బు తక్కువ వచ్చిందండీ!" అన్నాడు శంకరం.

"ఎంత తక్కువైంది?"

"తొమ్మిది వేలు."

"అమ్మ బాబోయ్! బాంక్‌కు ఫోను చేస్తాను" అంటూ మరొకరు వెళ్లి బాంక్‌కు ఫోను చేశారు.

"వాళ్ళు వేసిన ఆరాల ప్రకారం డబ్బు సరిగానే ఇచ్చారటండి. కాష్ మూసినప్పుడు తేడా వస్తే పిలిచి చెబుతామన్నారు." ఫోను చేసి తిరిగి వచ్చిన తోటి గుమాస్తా అన్నాడు.

శంకరం బాంక్‌నుంచి తెచ్చిన 'ఆరా' కాగితం పరిశీలించాడు కాషియర్.

సరిగా ఇచ్చినట్లు ఉంది.

తను డబ్బు లెక్క పెట్టి వేరే కాగితం మీద 'ఆరా'లు వ్రాశాడు.

"లెక్క సరిపోయింది గదండీ?" అన్నాడు కాషియర్.

"అరె! నిజంగానా! మరి నాకు తొమ్మిది వేలు తక్కువ వచ్చిందే!" ఒక్క ఉదుటున లేచి కూర్చుంటూ అన్నాడు శంకరం.

"సరిపోయిందయ్యా! వచ్చి చూడు!"

"మరి నా లెక్క ఎలా తప్పింది?"

ఇదుగో! నోటికంతా రక్షణ చేకూర్చే
టూత్ పేస్ట్ —నీమ్
నీమ్ టూత్ పేస్ట్ మీ పళ్ళను
శుభ్రపరచడమే గాదు, నీమ్ టూత్ పేస్ట్‌లో ఆరోగ్య
ప్రదాయిని వేప (నీమ్)కు వుండే అద్భుత లక్షణాలన్నీ
వున్నాయి. పళ్ళను గట్టిపరిచి చిగుళ్ళకు రక్ష
ణచేకూర్చి, దుర్వాసనను నివారించి, మీ నోటిని
సర్వదా స్వచ్ఛంగా వుంచుతుంది.




కలకత్తా కెమికల్ వారి ఉత్పత్తి

# వింతలు విడ్డూరాలు

## ఆటు - పోటు

ఆఫ్రికాలో ఒకతను భార్య సుస్తీగా ఉందని తెలిసి, షంగానీ నదిని ఈది, కొంపకు చేరుకున్నాడు. తీరా చూస్తే, ఆవిడగారు తన ప్రియుడి కౌగిలిలో కులుకుతున్నది. అతను రెచ్చిపోయి, ఆ ప్రియుడిపై దాడి చేయగా భార్య ప్రియుడు పారిపోయాడు. అతన్ని వెన్నాడే కోపంలో తన కేమైందీ గమనించలేదు, పాపం. తీరా చూస్తే, ఒక బల్లెం కుడి కంటి క్రిందుగా దిగబడి వెనక పుర్రెలోంచి పొడుచుకు వచ్చింది. అతను ఆ బల్లాన్ని అలాగే పట్టుకుని 8 కిలోమీటర్లు నడిచి ఆస్పత్రికి చేరాడు. 35 రోజుల తరవాత అతన్ని విడుదల చేశారు. అంత ప్రమాదమైన గాయం తగిలినా అప్పుడప్పుడు కాస్త తలనొప్పి రావడం తప్ప అతనికి మరే బాధ లేదు. కంటి క్రిందగా బల్లెం దిగబడిన సంగతి అతను గమనించలేదు. కంటి కింద నొప్పిగా ఉందేమో అని తడిమి చూసుకుంటే, బల్లెం చేతికి తగిలిందట.

## రూస్లో అమ్మాయిలు

ప్రేమకు, రష్యాకు చాలా దూరం అనుకుంటారు. రష్యాలో స్వేచ్ఛగా ప్రేమించుకునే స్వేచ్ఛ ఎవరికీ లేదని కమ్యూనిస్టు వ్యతిరేకులు అంటుంటారు. మాస్కో నగరంలో ఫోన్ చేయాలంటే గంట పడుతుందట. కారణం, ఆఫీసుల్లో ఉద్యోగాలు చేసే అమ్మాయిలు తమ బాయ్ ఫ్రెండ్స్‌తో ఫోన్ మీద ప్రేమ కలాపాలు సాగిస్తూ ఫోను వదలరు ... ఆఫీసర్లైనా ఫోన్ చేయాలంటే కష్టమేనట. దాదాపు 15 లక్షల ఫోనులున్న మాస్కోలో ఫోన్ చేయాలంటే, కనీసం గంట పడుతుంది. మన దేశంలో కాస్త మేలు. టెలిఫోన్ ఆపరేటర్లుగా పనిచేసే అమ్మాయిలే ఫోన్‌లో ప్రేమలు సాగిస్తారు. మిగతా ఆడపిల్లలు మడికట్టుకున్నారని కాదు, ఇంట్లో ఫోను ఉంటే, ఎవరికైనా సరదాగానే ఉంటుంది.

## అయోగ్యులు

ఒకప్పుడు విద్యార్థులను కొట్టడం అధ్యాపకుల హక్కు. ఇప్పుడు అలా కాదు. అసలు విద్యార్థులను దండించే అధ్యాపకులను ఉద్యోగం నుండి తొలగించవచ్చునని హైకోర్టు తీర్పు ఇచ్చింది. చదువులు చెప్పడం చేతకాని వారే పిల్లలను కొడతారు.

## ఆకు, ముల్లు

ముల్లుమీద అరిటాకు పడ్డా, అరిటాకు మీద ముల్లు పడ్డా, నష్టం అరిటాకుకే గదా. బొంబాయిలో ఒకామె భర్తతో పోట్లాడి చుట్టాం ఇంటికి బయులుదేరింది. టాక్సీవాడు ఆమెను సరాసరి ఒక వ్యభిచార గృహానికి చేర్చాడు. ఆ నరకం నుండి బయట పడడానికి ఆమె శతవిధాలా ప్రయత్నించి విఫలురాలైంది. చివరకు ఖాందేష్‌లో ఉన్న తన తండ్రికి ఉత్తరం వ్రాసింది. ఆయన బొంబాయి వచ్చి, సి. ఐ. డి. శాఖ సహాయం కోరాడు. పోలీసులు టాక్సీ డ్రైవర్‌ను, యువతులను చేర్చి వడుపు వ్యాపారం చేస్తున్న మరో ఇద్దరిని అరెస్టు చేశారు. ఏమైనా ఆమెకు భర్తతో పోట్లాడడం వల్ల ఎన్ని కష్టాలు అనుభవించ వలసివచ్చిందో బాగా తెలుసుకుందట.

## సాగర స్పందన

ప్రపంచంలోని సముద్ర జలాల మట్టం పెరుగుతున్నది. గత పదేండ్లలో భూమండలంపై గల అన్ని సముద్రాల నీరు 20 వేల క్యూబిక్ కిలోమీటర్లు పెరిగింది. గత అర్ధ శతాబ్దంలో సగటు నీటి మట్టం ఆరు సెంటిమీటర్లు పెరిగింది. దీనికి కారణం— భూమండలంలో పరిణామం. ఒకప్పుడు గ్రీన్‌లాండ్, అంటార్కిటికా ప్రాంతాల నుంచు గడ్డలు కరిగితే సముద్రం నీటి మట్టం పెరుగుతుందనేవారు. కాని, అది సరికాదు. భూమండలంలో ప్రేలుడు సంభవించినప్పుడు గురుత్వాకర్షణ శక్తి పెరుగుతుంది. ఇది కారణంగా సముద్ర జలాలలో సంకోచ వ్యాకోచాలు సంభవిస్తున్నాయట. భూమధ్యరేఖ సమీప ప్రాంతాలలో ఈ సాగర స్పందనలు ప్రస్ఫుటంగా గోచరిస్తాయి.

## రోమ్ పుట్టిన రోజు

మనుషులకు పుట్టిన రోజులే గానీ, పట్టణాలకు, నగరాలకు పుట్టిన రోజు ఉంటాయా? రోమ్ నగరం తన 2725 వ జన్మదినోత్సవం జరుపుకున్నది. రోమ్ చరిత్ర ఈనాటి రోమ్ వాసులకే తెలియదు. రోములస్, రోమస్ అనే కవలలు టైబర్ నదిలో ఒక తట్టలో కొట్టుకొని వచ్చారట. ఆ కవలల్ని ఒక తోడేలు రక్షించి తన పాలిచ్చి పెంచింది. పెరిగి పెద్దవాడైనాక రోములస్ తన సోదరుని చంపి క్రీస్తుపూర్వం 753 వ సంవత్సరంలో రోమ్ నిర్మించాడు. కొన్నేళ్ళ పాటు రోమ్‌కు 'తోడేలు తల్లి' చిహ్నంగా ఉండేది.

## క్యూలో శవాలు

దక్షిణ వియత్నాంలో శవాలు కూడా రోజుల తరబడి క్యూలో ఉంటున్నాయి. భూస్థాపితం చేసే వాటిని చేస్తుండగా, వచ్చేవి వచ్చి క్యూలో నిలుస్తున్నాయి. పెం రోజుల క్రితం ఉత్తర వియత్నాం దాడులలో శవాల సంఖ్య పెరిగిపోయింది. శ్మశానం రాత్రింబవళ్ళు పనిచేస్తున్నది. శవ పేటికలు తయారు చేసే వడ్రంగులు శ్మశానం బయటనే షాపులు పెట్టి రాత్రింబవళ్ళు పనిచేస్తున్నారు. ఒక ప్రక్క మరణించిన వారి బంధువుల ఏడుపులు, మరొక ప్రక్క వడ్రంగుల హడావుడి. రోజుల తరబడి నిరీక్షణ ... అంతా వింతగా ఉంటున్నదట.

## గోడ జవాబులు

పిల్లాట్‌లో ఈసారి మ్యాట్రిక్యులేషన్ పరీక్షలతో వింత పద్ధతి అవలంబించారు. పరీక్ష హాలులోకి టీచర్ వచ్చేటప్పటికే, ఆ రోజు రాబోయే ప్రశ్నలకు జవాబులు గోడలనిండా పెద్ద పెద్ద అక్షరాలతో వ్రాసి పెట్టేవారు. రెండు రోజుల పాటు మాస్టార్లే వాటిని చెరిపే వారు ... మూడవ రోజున పోలీసుల సహాయం తీసుకోవలసి వచ్చింది.

## వారసత్వం

మంత్రి పదవి వారసత్వం కాదు. మైసూరు ముఖ్యమంత్రి ధరించే చేతి గడియారం వారసత్వంగా వస్తున్నది. నిజలింగప్ప తాను ముఖ్యమంత్రి పదవి దిగుతూ తన రిస్టు వాచీ వీరేంద్ర పాటిల్ కిచ్చారు. ఆయన తన తర్వాత ముఖ్యమంత్రి ఉర్సుకు అదే వాచీ బహూకరించారు. సౌదీ అరేబియా రాజు ఒకప్పుడు ఈ గడియారాన్ని శ్రీ నిజలింగప్పకు బహూకరించారట.

## అదృష్టం వరిస్తే...

జైపూర్‌లో ఒక యువకుడు అనుకోకుండా లక్షాధికారి అయినాడు. అతని పేరు వేద్ ప్రకాశ్. పది రూపాయల నోటు మార్చడానికి వెడితే, చిల్లర దొరకక ఒక లాటరీ టిక్కెట్టు కొన్నాడు చిల్లరకోసం. అదే టిక్కెట్టుకు 22 లక్షల రూపాయలు బహుమతి వచ్చింది. ఇంకా నయం, ఆ టిక్కెట్టు దాచిపెట్టుకున్నాడు. అయిష్టంగా కొన్న టిక్కెట్టు కదా అని పారవేసుకోలేదు.

## హిప్పీ స్టయిల్

హిప్పీ సంస్కృతిని ఆరాధించే వారిలో ఆడవారెవరో, మగవారెవరో చెప్పడం కొంచెం కష్టం. రెండు వర్గాల వారు ఒకే రకం బట్టలు వేస్తారు, ఒకే రకంగా

---

ఆశ్చర్యపోతూ తను వ్రాసిన 'ఆర' కాగితం చూసుకొని, "తగ్గిందండి" అని మళ్ళీ అన్నాడు శంకరం.

కాషియర్ శంకరం వద్దనున్న కాగితం అందుకొని రెండూ సరిచూశాడు.

"మీరు వందల్ని పదులుగా వేశారు, సార్!" అదే పనిగా నవ్వుతూ అన్నాడు.

అందరూ నవ్వేశారు.

"పదులున్నాయి గదండీ! అవేగా?"

"అవి పదులు కాదయ్యా, స్వామీ, సరిగా చూడు. కొత్త వంద రూపాయల నోట్లు, సైజు చిన్నవిలే" అంటూ తీసి చూపించాడు కాషియర్.

"రక్షించారు, బాబూ" అన్నాడు శంకరం.

"ఇంతవరకూ అదృష్టవంతులే గాని, డబ్బు ఇచ్చేప్పుడు ఈ వంద నోట్లను పదుల నోట్లుగా ఇచ్చెయ్యకండి" అన్నాడు కాషియర్.

ఎవరికి వారు తమ తమ సీట్లలోకి వెళ్లిపోయారు, తమాషాను ఆనందిస్తూ.

కష్టం డబ్బు ఖాతాలోంచి అయిదు రూపాయలు తీసి అందరికీ కాఫీలు పంపాడు శంకరం.

ఆ రోజు ఇంటికి వెళ్లగానే వసంత పలకరించింది— "ఏం, బావా, ఏ ముఖం కొత్త వంద రూపాయల కాగితం అంత అయిందేమిటి ఈవేళ!" అని.

పలకరింపు విన్న శంకరం ముఖం పాత పదిరూపాయల కాగితం అంత అయింది. ★